

గాంధీ

వసుంధర

కాలవాహినిలో చరిత్ర పురాణమవుతుంది.

ఇందుకు సాక్ష్యం ఒకనాటి రాముడు, కృష్ణుడు—ఈనాటి గాంధీ!

మానవత్వపు విలువలు మరుగున పడిపోతున్నపుడు అవతార పురుషుల ఆగమనం అవశ్యమవుతుంది. అహింసా సిద్ధాంతంతో ఒక మహా సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ అవతార పురుషులలో చేరతగినవాడనడంలో సందేహం అణుమాత్రం లేదు.

చిన్నతనం నుంచీ గాంధీ కథ నన్ను ప్రభావితుణ్ణి చేసింది. ఆయనను మనిషిగా కాక భగవంతుడిలా భావించేవాడిని నేను. అందుకు కారణం గాంధీ మరణానికి నాలుగు సంవత్సరాల ముందు మాత్రమే నేను పుట్టడం!

గాంధీజీ గురించి అంతా నాకు చెప్పేవారు. పాఠ్యపుస్తకాలలో కథలు వచ్చేవి. నా తాతగారు, తండ్రిగారు గాంధీని చూసి ఉన్నారు.

ఆ తరువాత ఎక్కడ ఉపన్యాసాలు విన్నా గాంధీ పేరు వినబడేది. ఏ వూళ్ళో చూసినా గాంధీ బొమ్మలు కనబడేవి. సినిమాలలో ఏదో ఒక పాటలో గాంధీజీని చూపడం జరుగుతూండేది. ఆయన కనపడగానే థియేటర్లో చప్పట్లు—ఇవన్నీ నాకాయన పైన అపురూప భావాన్ని కలిగించాయి. హైస్కూల్లో నేను గాంధీ గొప్పతనం గురించి చాలాసార్లు మాట్లాడాను.

కాలం పరుగెడుతోంది. గాంధీ పేరుతో కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చింది.

ఏళ్ళు గడిచినా స్వతంత్ర భారతంలో ఆశించిన అభివృద్ధి కానరావడంలేదు. దేశంలో సంపద పెరుగుతూంటే సంపదను మించి జనం పెరుగుతున్నారు. అతివృష్టి, అనావృష్టిలకు తోడు మతకలహాలు, యుద్ధాలు దేశాన్ని పీల్చిపిప్పిచేస్తున్నాయి. అభివృద్ధి పథకాలకు అవినీతి అవరోధమయింది.

స్వతంత్రం వచ్చినా అభివృద్ధి సాధించలేకపోతున్నామని కొందరు వాపోతున్నారు. మనకు స్వతంత్రం ఎందుకు వచ్చిందీ అని కొందరు బాధపడుతున్నారు. అసలు మనకు స్వతంత్రం వచ్చిందా అని కొందరు ఆశ్చర్యపడుతున్నారు.

భారతదేశం బిచ్చగాళ్ళ దేశంగా విదేశాలలో పేరుకెక్కుతున్నది. అనేక రంగాలలో దేశం ప్రగతిని సాధించి ముందడుగువేసి జేజే లందుకున్న మాట అసత్యంకాదు. కానీ ఏదేశంలో అయితే తిండిలేనివాడు ఒక్కడైనా ఉంటాడో—ఆ దేశపు ప్రగతికి అర్థంలేదు. ప్రతి పౌరుడికీ కనీసావసరాలు తీరేవరకూ దేశం నిర్విరామంగా కృషి చేయాలి. భారతదేశంలో అన్నార్తులు, అసహాయులు కోట్లసంఖ్యలో ఉన్నారు. యుద్ధప్రాతిపదికపై పేదరికాన్ని రూపుమాపే ప్రయత్నాలు దేశంలో జరగడం లేదు.

దేశం ముందుకు పరుగెడుతున్నది. ఆ వేగంతో సరితూగగలవారు దేశంతో సమంగా పరుగెడుతున్నారు.

ఎన్నో పర్యాయాలు దేశం పరిస్థితి చూసి నేను వేదన చెందాను. నాయకులు తమకు పేరుప్రతిష్ఠలు తెచ్చే పనులు మాత్రమే చేస్తున్నారు. ప్రజల బాగోగుల గురించి వారాలోచించడం లేదు.

చాలా పర్యాయాలు నేను గాంధీ గురించి తలంచుకొని—''ఆయన మరికొంతకాలం బ్రతికినా బాగుండేది. లేదా అలాంటి వ్యక్తి మరొకడు జన్మించినా బాగుండేది—'' అనుకున్నాను.

నేను గాంధీ భక్తుణ్ణి. తను నమ్మిన సిద్ధాంతాన్ని ముందు తనే ఆచరించి చూపిన ఆ మహనీయుణ్ణి ఎవరూ ఎందుకు ఆదర్శంగా తీసుకొనడంలేదు? అని నాకు బాధగా ఉండేది.

అప్పుడే నేను గమనించాను. కాలవాహినిలో గాంధీ మరుగున పడిపోతున్నాడు. ఇప్పుడు చాలా మంది గాంధీ అంటే ఇందిరాగాంధీ అనుకుంటున్నారు.



గాంధీ

వేల సంవత్సరాలుగా చరిత్రలో నిలబడిన మహాపురుషు లెందరో ఉండగా—గాంధీ అచిర కాలంలోనే మరుగున పడిపోతున్నందుకు నాకు బాధ కలిగింది. అప్పుడే నాకు గాంధీపై ఎవరైనా చిత్రంతీస్తే బాగుండుననిపించింది.

విజ్ఞానశాస్త్రం మనిషికందించిన మహత్తర కానుకలలో చలనచిత్రం ఒకటి వినోదానికి చలనచిత్రానికి దీటైనది లేదు. విదేశాలలో విజ్ఞానానికి కూడా విజయవంతంగా ఉపయోగపడుతున్నది.

చలనచిత్రాలు మనిషిపై చూపే ప్రభావం బలమైనది. అందుకే వ్యాపారస్థులు, రాజకీయ నాయకులు — ప్రచారానికి చలనచిత్రాలను ఉపయోగించుకుంటున్నారు.

సినిమాలు చూసి పిల్లలు చెడిపోతున్నారనీ, నేరస్థుల సంఖ్య పెరుగుతున్నదనీ చాలామంది అంటున్నారు. అలాగే భక్తిరస చిత్రాలు చూసి మార్పుచెందిన వారెందరో ఉన్నారు. వాహినీవారి భక్తపోతన— ముమ్మిడివరంలో బాలయోగిని సృష్టించింది సినీనటుడు శ్రీ ఎన్టీ రామారావు కేవలం సినిమా గ్లామర్ కారణంగా తెలుగుదేశాధినేత అయినాడు

అలాగే గాంధీ సినిమా ఎవరైనా తీస్తే ?

పుస్తకాలలో చదివి గాంధీ గురించి ఎవరూ ఎక్కువగా ప్రభావితులవుతున్నట్లు కనపడదు ఎందుకంటే నా పిల్లలిద్దరూ గాంధీ చరిత్ర చదివారు పదకొండేళ్ళ వయసున్న నా కూతురు చాలా తరచుగా— "ఐ హేట్ గాంధీ—" అంటూంటుంది.

ఒకటి రెండుసార్లు బాల్యచాపల్యంగా వదిలేసినా ఈ అభిప్రాయం బలపడుతున్నదని గ్రహించి ఒకరోజున వాదనకు దిగాను.

"ఎందుకమ్మా గాంధీని అసహ్యించుకోవడం ?"

"ఆయన కారణంగా దేశం రెండు ముక్కలయింది హిందువులు, ముస్లిములు ముందు చులకన అయ్యారు సత్యాగ్రహాలు ఎక్కువై దేశం వెనుకడుగు వేస్తున్నది..." అంటూ పురాణం మొదలు పెట్టింది.

ఇవి తనకుకలిగిన భావాలయుండవు. ఎవరో ఆమెలో బలవంతంగా ప్రవేశపెట్టిన అభిప్రాయాలివి

నేను నవ్వి—"గాంధీ చెప్పినట్లు చేస్తూండడం వల్లనే మనదేశం ఇలాగుందనుకుంటున్నావా ?" అన్నాను

"అవును—" అన్నది నా కూతురు.

"చూడమ్మా—నీ వయసుపిల్లకు గాంధీ గొప్పతనం అర్థంకాదు. భగవంతుడి విగ్రహాన్ని కాలితో తాకినా పాపంరాదుకానీ గాంధీనిదూషిస్తే నీకు పాపం వస్తుంది. ఎందుకో చెబుతాను విను—" అంటూ మొదలు పెట్టాను.

గాంధీ పాటించిన కఠోర నియమాలు ఆచరణకు ఎంత కష్టమైనవో—ఆయన ఎటువంటి సామాన్య జీవితం గడిపాడో అమ్మాయికి తెలియజెప్పాను.

తరువాత—"గాంధీ అన్ని మతాలనూ సమంగా చూడమన్నాడు, చూశారు. హిందీని జాతీయభాష చేయమన్నాడు, చేశారు. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టమన్నాడు, కట్టారు. ఎందువల్ల ? ఇవన్నీ తమకు అనుకూలంగా ఉన్నాయి కాబట్టి. రాజకీయ నాయకుల గురించి నీకు తెలియదు. గాంధీ దేశంగురించీ, మానవత్వపు విలువల గురించీ ఆలోచిస్తే వారు కేవలం తమ స్వార్థం గురించే ఆలోచిస్తారు. లేకుంటే గాంధీ యింకా ఏం చెప్పాడు ? విదేశీవస్త్రాలు విడనాడమన్నాడు. అందర్నీ ఖద్దరు ధరించమన్నాడు. విలాసాలకు దూరంగా ఉండమన్నాడు. భారీ పరిశ్రమలకు మించి కుటీర పరిశ్రమలకు ప్రోత్సాహమివ్వమన్నాడు. వీటిలో మన నాయకులు ఏం చేశారు ? సంపన్న దేశాలకు మనదేశాన్ని గుత్తగా ఇచ్చివేశారు. దేశ పరిపాలన విషయంలో గాంధీ చెప్పిన మాట ఒక్కటీ పాటించలేదు. దానికి ఆయన్ను ఆడిపోసుకుని లాభమేమిటి ?" అన్నాను.

నా అమ్మాయికి నేను చెప్పినది అంతగా అర్థంకాలేదు. నా భావాలతో ఏకీభవించినా లేకపోయినా నా ఎదురుగా గాంధీనితిట్టడం మానేసింది. నా అబ్బాయి మాత్రం కుతూహలంగా గాంధీ గురించి మరికొన్ని వివరాలడిగి తెలుసుకున్నాడు. ఆ తర్వాత అక్కా తమ్ముళ్ళిద్దరూ గాంధీ గురించి చర్చలు జరుపుతూండేవారు.

గాంధి గొప్పవాడని అబ్బాయి—కాదని అమ్మాయి ! ఆఖరికి అబ్బాయి నా దగ్గరకు వచ్చి అక్కమీద పితూరీ చెప్పేవాడు.

"గాంధీ గొప్పతనాన్ని నీవునిజంగా గుర్తిస్తే ఇలా అక్కమీద పితూరీ చేయవు—" అని వాణ్ణి పంపించేశాను.

ఇటువంటి సమయంలో సర్ రిచర్డ్ అటెన్‌బరో గాంధీవల్ల ప్రభావితుడై ఆయన జీవిత గాథను తెరకెక్కించడం జరిగింది. ఆ చిత్రానికి దేశ విదేశాల్లో అఖండ ఖ్యాతి లభించింది. ఎనిమిది ఆస్కార్ అవార్డులను నెగ్గికొని–చరిత్రను కూడా సృష్టించింది.

గాంధీ సినిమా గురించి నేను ఎన్నో విశే

నిద్రాపుష్పం

కాలం తెస్తున్న మార్పుకి
లొంగకుండా
భూతం ఇచ్చిన తీర్పుకి
బెదరకుండా
వర్తమానానికి చలించకుండా
భావిలోకి తొంగిచూడకుండా
నిశ్చలంగా నీరవంగా నిర్మలంగా
నిద్రపోతున్నది
సమాధిలోని నా పువ్వు ఒక్కటే.

— డా॥ ఆర్వీయస్ సుందరం

విజయవాడ కార్టూనిస్టుల సంఘం 5వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి కార్టూన్ల పోటీ కార్టూన్ల ప్రదర్శనకి విజయవాడ అర్బన్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. ఎస్. వ్యాస్ ప్రారంభోత్సవం చేశారు. శ్రీమతి అరుణావ్యాస్‌నీ, కార్టూనిస్టు సంఘం సభ్యులని చిత్రంలో చూడవచ్చు.

షాలు విన్నాను. అందులోని నటీనటులను, దర్శక నిర్మాతను టెలివిజన్‌లో ఇంటర్వ్యూ చేయడం చూశాను. బెన్‌కింగ్‌స్లీ గాంధీని అనుకరించడానికీ, ఆయనలా అగుపించడానికీ ఎంత శ్రమ పడ్డాడో, ఎంత శ్రద్ధ తీసుకున్నాడో తెలుసుకున్నాను.

గాంధీ వ్యక్తిత్వం విదేశీయులను విపరీతంగా ఆకర్షించింది. ఎవరీ గాంధీ ? ఇటువంటి వ్యక్తి ఒకడు నిజంగా ఉన్నాడా ?— ఇలాంటి సందేహాలతో ఎందరో విదేశ యాత్రికులు భారతదేశం వచ్చి ఆయన సమాధినీ, ఆయనకు సంబంధించిన ప్రదేశాలనూ దర్శించి వెళ్ళారు.

ఐన్‌స్టీన్ అననే అన్నాడు— ముందు తరాల వాళ్ళు— ఇటువంటి వ్యక్తి ఒకడు సజీవంగా నేలపై నడిచాడంటే నమ్మలేరు— అని.

గాంధీ చిత్రం ఈ విషయాన్ని ఋజువు చేసింది.

గాంధీ చిత్రం మా ఊరు రావడం ఆలస్యమయింది. నేను ఆత్రుతగా ఎదురు చూస్తున్నానా చిత్రం కోసం !

విదేశీయులను ఎంతగానో ప్రభావితం చేసిన ఆ చిత్రం భారతీయుల్ని ప్రభావితుల్ని చేయక తప్పదు.

చివరికి ఆ చిత్రం మా ఊరు వచ్చింది. దానికి వినోదపు పన్ను మినహాయించడం వలన టికెట్ కూడా చాలా తక్కువయింది.

నేను వెంటనే వెడదామనుకున్నాను కానీ చాలా రష్‌గా ఉంటున్నదని భయపడి ఆలస్యం చేశాను. ఈలోగా అమ్మాయి అబ్బాయి కూడా నాకంటే ముందు ఆ చిత్రం చూసేశారు. వాళ్ళ స్కూలునుంచి పిల్లలందరినీ తీసుకుని వెళ్ళారుట.

గాంధీ

సినిమా నుంచి తిరిగి వచ్చేక అమ్మాయి ఏడుస్తూ కూర్చుంది. గాంధీ గొప్పతనం సినిమా చూసేకనే ఆమెకు అర్థమయిందట. ఇంతకాలం ఆ మహాపురుషుణ్ణి తాను అర్థం చేసుకోలేదనీ— తన యావజ్జీవితాన్నీ మానవత్వపు విలువల కోసం త్యాగంచేసిన గాంధీని తను ఆ రోజునుంచీ దేవుడిగా భావించి కొలుస్తాననీ అన్నది. గాంధీ పడిన కష్టాలను తల్చుకుని ఆ రోజు చాలా సార్లు ఏడ్చిందామె.

అబ్బాయి నాదగ్గరకు వచ్చి — ఈ రోజు నుంచీ అబద్ధంచెప్పననీ, దురలవాట్లను ఊహలోకి కూడా రానివ్వననీ నాకు మాట ఇచ్చాడు.

ఇద్దరు పిల్లలలోనూ అంతగా మార్పు తీసుకుని వచ్చిన గాంధీ చిత్రాన్నీ, గాంధీ పాత్రధారి బెన్ కింగ్‌స్లీనీ, చిత్రనిర్మాత అటెన్‌బరోనీ మనసారా అభినందించుకున్నాను. అసలు గాంధీ చిత్రం ఘనవిజయం సాధించడమే ఆయన చరిత్రకు విజయం.

రోజులు గడిచిపోతున్నాయి. ఎన్నాళ్లయినా ఇంకా రష్‌గానే ఉన్నదంటున్నారు. కాస్త పెందరాళే వెడితే టికెట్లు దొరకగలవని కొందరన్నారు.

ఒక చిత్రం గురించి ఇలాగే చెప్పుకున్నారు. ఉన్నట్లుండి అది వెళ్ళిపోయింది. ఈ శతాబ్దానికే ఒక మహత్తర చిత్రంగా అభినందించబడుతున్న ఈ చిత్రం చూడకుండా వెళ్ళిపోతుందేమోనన్న భయంకూడా నాకు కలిగింది.

అదీకాక —చలనచిత్రం మనిషిపై ఎలాంటి ప్రభావం చూపిస్తుందో గాంధీ — నాకు తెలియజెప్పింది. ఇంకమీదట పిల్లలను క్రైం, రొమేన్స్ వుండే చిత్రాలకు పంపకూడదనికూడా అనుకున్నాను. అందుకే ఊళ్ళో ఆడుతున్న అంధాకానూన్ చిత్రానికి పిల్లలను వెళ్ళనివ్వడం లేదు. వాళ్ళు చాలా రోజులుగా నన్నడుగుతున్నారు.

"నేనూ గాంధీ చూశాక అప్పుడు మిమ్మల్ని అంధాకానూన్‌కి పంపిస్తాను—" అన్నాను.

అందుకని వాళ్ళు నన్ను రోజూ గాంధీ సినిమాకు వెళ్ళమని చంపేస్తున్నారు.

చివరికి ఒకరోజు రిక్షాలో శ్రీమతి, నేను థియేటర్‌కి వెళ్ళాం. సినిమా 11–45కి. మేము 10–30కి వెళ్ళి కౌంటర్‌వద్ద క్యూలో నిలబడ్డాం. అప్పటికింకా ఒక్కరుకూడా లేరు. రష్ లేనందుకు నేను చాలా ఆనందపడ్డాను.

అలా అయిదు, పది, పదిహేను... ముప్పై నిముషాలు గడిచాయి. కౌంటర్ ఇంకా తెరుచుకోలేదు.

అవతలపక్కగా ఉన్న దర్వాన్ నాకు తెలుసు. అతడు నావంకే చూస్తున్నాడు. చేయెత్తి పిలిచాను.

"ఇక్కడ నిలబడ్డారేంసార్—"అన్నాడతను.

"బుకింగ్ ఇంకా తెరవరేం --?" అన్నాను.

"తెరిచారు సార్ — టికెట్లన్నీ అయిపోయాయి—"

తెల్లబోయాను. సినిమా ప్రారంభానికి గంట ముందు దాకా టికెట్లు ఇవ్వకూడదే — ఇలా ఎలా జరిగింది — అనుకున్నాను.

దర్వాన్ నావంక అభిమానంగా చూసి— "మీకు కావాలంటే రెండు టికెట్లు బ్లాకులో తెస్తాను సార్ !" అన్నాడు తగ్గుస్వరంలో.

"బ్లాకులోనా—వద్దు !" అన్నాను.

గాంధీ మహాత్ముడి జీవితగాథను చూడడానికి అడ్డదారి తొక్కడం నా కిష్టంలేదు. యింతలో నా స్నేహితుడొకడు అక్కడ ప్రత్యక్షమయ్యాడు.

గిన్నీస్ బుక్‌లో భారతీయ విద్యార్థి !

1980 మే 21 నుండి 1981 డిశంబరు 20 వరకు, 19 నెలల్లో ఎక్కువ కాలాన్ని రైలు ప్రయాణంలో గడిపిన భారతీయ విద్యార్థి పేరు గిన్నిస్ బుక్‌లో నమోదు అయింది. ఇతని పేరు సునీల్. ఇతడు ఢిల్లీ వాస్తవ్యుడు. ఢిల్లీలో జర్మను భాషను అధ్యయనం చేసి చదువును కొనసాగించటానికి పశ్చిమ జర్మనీ వెళ్ళాడు. జర్మనీని గురించి ప్రత్యక్షంగా తెలుసుకోవాలనే కుతూహలం అతడిని నిలవనివ్వలేదు. ప్రతి నెలా సీజన్ టిక్కెట్లు కొని ఎక్కువ కాలాన్ని రైలులోనే ప్రయాణం చేస్తూ గడిపాడు.

ధర్మపథం

బులుసు వేంకట రమణయ్య



తిన్నని భక్తి

భక్తులు భగవంతుణ్ణి పూజించినప్పుడు, తమ శక్తి ననుసరించి, తమకు ఉచితమని తోచిన పుష్పాలను, ఉపాహారాలను సమకూర్చు కొంటారు. శ్రీమంతులు మిక్కిలి సువాసన గల పుష్పాలను, విలువైన ఆహార పదార్థాలను, ఫలాలను, సుగంధ ద్రవ్యాలను సమర్పిస్తారు. సామాన్యులు సాధారణములైన వాటినే సంపా దించగలుగుతారు. భక్తుడైన కుమ్మరి మట్టితో చేసిన పువ్వులతో శ్రీనివాసుని పూజించిన గాధ అందరికీ తెలుసు. భగవం తుని దృష్టిలో అన్నిరకాల పూజలూ సమానమే. ఎక్కువ తక్కువ భేదం దేవునికి లేదు. భక్తియే ప్రధానం. పరిశుద్ధమైన భక్తి ఉన్నప్పుడు ఎట్టి హేయమైనవీ, భగవం తునికి హేయాలుగా తోచవు.

తిన్నడు ఆటవిక నాయకుడగు నాధనాధు నకు తందెయను భార్యయందు కలిగిన కుమారుడు. మిక్కిలి గారాబంగా పెరిగినాడు. తండ్రి ఆ బాలునికి ఆటవికులకు కావలసిన విలువిద్య, వేటాడు పద్ధతి మున్నగువాటిని నేర్పి, మంచి రోజున మిత్రులతో అడవికి పంపెను. పూర్వజన్మ పుణ్యం కారణంగా ఆ బాలునికి దైవభక్తి చిన్నప్పుడే అలవడినది. ఆ అడవిలో ఒక చోట తిన్ననికి కలుజువ్వి చెట్టునీడలో ఒక శివలింగము కానవచ్చినది. ముగ్ధుడైన ఆ బాలుడు అది శిలామయమని గ్రహించక శివుడే అని నిశ్చయించి, ఆ దేవుడు అక్కడ ఒంటరిగా, ఎండ వానలకు బాధపడు టను సహించక, తనతో, తమ యూరికి రమ్మని ప్రార్థించెను. లింగము కదలలేదు. అతని మిత్రులు ఇంటికి రావలెనని ఎంత బతిమాలినను తిన్నడు "ఈ లింగము నాతో వచ్చిననే ఇంటికి వచ్చెదను. లేకపోతే నేను ఇక్కడనే ఉండిపోతాను" అని గట్టిగా చెప్పగా, స్నేహితులు వెళ్లిపోయారు.

లింగరూపమైన శివుడు చాలా రోజుల నుంచీ పస్తు ఉన్నాడని జాలిపడి, అతని ఆకలిని తీర్చుటకు తిన్నడు వేటకుపోయి, ఒక పందిని చంపి, దాని మాంసమును రెండు ఆకు దొప్పలలో నింపెను. శివునికి అభిషేకము చేయుటకయి, ప్రక్కనున్న సువర్ణముఖి నదికి పోయి, తన నోటినిండుగా నీరు నింపి, వచ్చి, ఆ పుక్కిటి నీటితో లింగమును స్నానము చేయించి, మాంసపు దొప్పలను ముందుంచి భక్షింపగోరెను. లింగమేమియు పలుకలేదు. మాంసమును తినలేదు. దానికి తిన్నడు బాధ పడి "దేవా! నీవు దీనిని తిననియెడల నీ యెదుటనే ప్రాణములు విడిచెద"నని ప్రతిజ్ఞ పట్టెను. తిన్నని కృత్యములు హేయము లేయైనను, వాని ప్రగాఢ భక్తి మహేశ్వరు నాకర్షించి, ఆ మాంసము భక్షించి వానికి తృప్తిని కలిగించెను. ఇట్లే కొన్ని దినములు జరుగగా, శివుని పూజించు భక్తుడగు బ్రాహ్మణుడు వచ్చి, ఇది చూచి ఏవగించు కొనెను. శివుడాతనికి తిన్నని భక్తినిగూర్చి తెలిపి, చాటుగా ఉండి గమనింపగోరెను.

ఆనాడు తిన్నడు పెట్టిన మాంసమును శివుడు తినలేదు. ఒక కన్నునుండి నీరు కారు చుండెను. తిన్నడెన్ని చికిత్సలు చేసినను ప్రయోజనము లేకుండెను. కంటికి కన్నే మందని అతడు తన కంటిని ఒక దానిని పెరికి శివుని కతికెను. తర్వాత రెండవ కంటి నుండి నీరు కారసాగెను. తిన్నడు తన రెండవ కంటినికూడ ఊడబెరికుటకు సిద్ధపడగా, శివుడు ప్రత్యక్షమై ఆ బ్రాహ్మణునకు మిక్కిలి ఆశ్చర్యము కలిగించెను. శివుని అను గ్రహమున తిన్ననికి ముక్తి లభించెను. దేవుని కయి, సాహసించి తన కన్ను ఇచ్చినందున తిన్ననికి అప్పటినుండియు "కన్నప్ప" అను పేరు ప్రసిద్ధమయ్యెను.

తనయందు సాటిలేని భక్తి ఉన్నప్పుడు భగవంతుడు "ఇది హేయము, ఇది అహేయము" అని పరిగణింపడని తెలుస్తున్నది. ★

నేను నా పరిస్థితి చెప్పుకున్నాను.

నా స్నేహితుడు నవ్వి— "ఎంటర్‌టైన్ మెంట్ టాక్సు లేదుకదా—బ్లాకులో కొన్నా— ఎప్పటిధరే అవుతుంది. డబ్బు కక్కుర్తి చూపిం చకు. సినిమా బ్రహ్మాండంగాఉంది. నేను రెండో సారి బ్లాకులో కొనుక్కుని చూస్తున్నాను—" అన్నాడు.

"వద్దులే—మళ్ళీ ఇంకోరోజు వస్తాను—" అన్నాను.

"ఎప్పుడొచ్చినా యింతే — సినిమా మంచి డిమాండులో ఉంది. ఇంకో వారం మాత్రమే ఈ ఊళ్ళో ఉంటుంది. థియేటర్‌యజమాని శాస్త్రా నికో పాతిక టికెట్లు అమ్మి మిగతావన్నీ బ్లాక్ చేసేస్తున్నాడు. ఈ శతాబ్దానికే విశేషమైన ఈ చిత్రం చూడడం విషయంలో నువ్వు కక్కుర్తి పడకూడదు"-అన్నాడు స్నేహితుడు.

"అవునండీ— బ్లాకులో తీసుకుందాం"— అన్నది శ్రీమతి.

బ్లాకు మార్కెట్ బాహాటంగా చెలరేగు తోంది.

"వద్దు—వెళ్ళిపోదాం—" అన్నాను.

శ్రీమతి కనులలో నిరుత్సాహం కొట్టవచ్చి నట్లు కనబడింది. నాకు జాలివేసింది.

అప్పుడు నా స్నేహితుడు—"అంతగా నీకు బ్లాకులో కొనాలని లేకపోతే గాంధీక్లాసుకు వెళ్ళు. అదంతా ఖాళీయే—" అన్నాడు.

"ఏమిటి ?" అన్నాను.

గాంధీక్లాసంటే సెకెండ్‌క్లాస్. థియేటర్లో తెరకు ముందుగా ఉండే క్లాస్ అది. ఆ క్లాసును గాంధీక్లాసని—గాంధీ సినిమా చూసిన నా స్నేహి తుడంటున్నాడు. అతడు గాంధీ సినిమా రెండవ సారి చూడడానికి వచ్చాడు.

నేను, శ్రీమతి మొదటిసారిగా గాంధీ క్లాసుకు వెళ్ళాం. సినిమా చూశాం.

శ్రీమతికి సినిమా బాగా నచ్చింది. నాకు నచ్చలేదు.

"దీనికి గాంధీ పేరుబదులు — గాంధీ జీవితం నుంచి కొన్ని దృశ్యాలు — అని పేరు పెట్టవలసింది. ఇందులో గాంధీ చరిత్ర లేదు. భారతదేశ స్వాతంత్ర్య గాధలేదు" అన్నాను.

"సినిమా చూడక ముందే మీకో అభిప్రాయం ఏర్పడిపోయింది" అంది శ్రీమతి.

"నిజంగా ఈ సినిమా బాగుంటే గాంధీ చరిత్ర ప్రేక్షకుల్ని ప్రభావితుల్ని చేయాలి. బ్లాక్‌మార్కెట్ తప్పు అని థియేటర్ యజమాని గుర్తించడంలేదు. బ్లాక్‌లో టికెట్స్ కొనడం తప్పు అని ప్రేక్షకులు గుర్తించడంలేదు. వాళ్ళు సినిమా చూపిస్తున్నారు. వీళ్ళు చూస్తున్నారు. బ్లాకులో టికెట్స్ కొనం అని ప్రేక్షకులంతా కనీసం గాంధీ చిత్రం విషయంలోనైనా నిర్ణయం తీసుకోలేకపోయారంటే—గాంధీ కథను సినిమాగా తీసి మాత్రం ఏం లాభం ?" అన్నాను.

దక్షిణాఫ్రికాలో పాస్‌పోర్టులను, భారత దేశంలో విదేశీ వస్త్రాలను దహనం చేసిన గాంధీ సత్యాగ్రహోద్యమం ఇప్పుడు విద్యార్థులకు, కార్మికులకు, ఉద్యోగులకు తప్ప — మరెవ్వరికీ ప్రయోజనకారి కాకుండా ఉన్నదా ?

హృదయంలో ఆవేదన అలముకున్నది.

ఇంటికి వెళ్ళాక — అంధాకానూన్ — చూడ డానికి పిల్లలకు అనుమతినిచ్చాను. వాళ్ళు ఆ చిత్రాన్ని బ్లాకులో చూశారు. ★